www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 24 ఫిబ్రవరి 2023 5 కాకినాడ



వైసిపి జిల్లా యువజన , మహిళా విభాగాల అధ్యక్షులుగా కొప్పన శివనాథ్, వర్ధినీడి సుజాత

ప్రజాశక్తి - పిఠాపురం

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో కొప్పన శివనాథ్‌ను కాకినాడ జిల్లా యువజన విభాగం అధ్యక్షులుగా, వర్ధినీడి సుజాతను కాకినాడ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా పార్టీ అధిష్టానం నియమించింది. శివ నాథ్ మాజీ రాష్ట్ర అటవీశాఖ మంత్రి కే.ఈ. కొప్పన మోహన్ రావు తనయుడు. సుజాత గతంలో పిఠాపురం మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్‌గా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా పదవులు చేశారు. ఈ సందర్భంగా శివ నాథ్‌ను, సుజాతలకు ఎంపీ వంగా గీత, పిఠాపురం ఎంఎల్‌ఎ పెండెం దొరబాబు పిఠాపురం నియోజకవర్గ ప్రజాప్రతి నిధులు, నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.



కోరమండల్ పరిశ్రమలో మాక్ డ్రిల్ చేస్తున్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది

పరిశ్రమల్లో భద్రత పటిష్టం

-మార్చి నాటికి అన్ని పరిశ్రమల్లో మాక్ డ్రిల్స్ పూర్తి చేయాలి - 'కోరమాండల్'లో మాక్ డ్రిల్‌లో కలెక్టర్ కృతికా శుక్లా

ప్రజాశక్తి - కాకినాడరూరల్

కాకినాడ జిల్లాలో పరిశ్రమల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తూ పటిష్టం చేస్తున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. విపత్తు నిర్వహణ ప్రణాళికలు అమల్లో భాగంగా కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీలో నిర్వహించిన మాక్ డ్రిల్ విజయవంతమైనట్లు తెలిపారు. గురువారం కాకినాడ గ్రామీణ నియోజకవర్గం పరిధిలోని కోరమాండల్ కంపెనీలో రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (ఎస్‌డిఎంఎ) ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో రసాయన విపత్తు ఆఫ్‌సైట్, ఆన్‌సైట్ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఉదయం 8.30 గంటలకు నిర్వహణ సిబ్బంది పైపు లైన్‌లో అమ్మోనియా లీకేజీని గుర్తించినప్పటి నుంచి ఉదయం 11.30 గంటలకు జిల్లా కలెక్టర్ క్లియర్ సిగ్నల్ ఇచ్చేంత వరకు మధ్యలో మూడు గంటల వ్యవధిలో కంట్రోల్ రూం నుంచి ట్యాంక్ అవుట్‌లెట్ వాల్వ్ పంపేసి వేరు చేయడం, అత్యవసర సర్వీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకోవడం, నిరంతరం నీటిని వెదజల్లడం, జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులను అప్రమత్తం చేయడం, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు డీఈఆర్‌ఓ సమాచారం అందించడం, హార్బర్ పేట ప్రజలను పునరావాస కేంద్రాలకు, ఆసుపత్రులకు తరలించడం, ఎన్‌డీఆర్‌ఎఫ్ బందం చేరుకుని లీకేజీని పూర్తిగా ఆపడం తదితర ఘటనలపై మాక్‌డ్రిల్ నిర్వహించారు.

అనంతరం కలెక్టర్ కృతికా శుక్లా మీడియాతో మాట్లాడారు. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (ఎన్‌డీఎంఎ), ఆంధ్రప్రదేశ్ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (ఎస్‌డీఎంఎ) మార్గదర్శకాలకు అనుగుణంగా పరిశ్రమల్లో మాక్‌డ్రిల్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాకినాడలో అతిపెద్ద పరిశ్రమ అయిన కోరమాండల్ కంపెనీలో విపత్తు నిర్వహణ, ఫ్యాక్టరీస్, రెవెన్యూ, పోలీస్, కాలుష్య నియంత్రణ, పురపాలక, వైద్య ఆరోగ్యం తదితర విభాగాల అధికారులు సమన్వయంతో పాల్గొని మాక్‌డ్రిల్‌ను నిర్వహించినట్లు తెలిపారు. కంపెనీ కార్యకలాపాల కోసం నాలుగు ట్యాంకుల్లో 24 వేల మెట్రిక్ టన్నుల వరకు అమ్మోనియా ఉంటుందని.. ఒకవేళ ప్రమాదవశాత్తూ అమ్మోనియా లీకైతే యుద్ధప్రాతిపదికన తీసుకోవాల్సిన భద్రతా, విపత్తు నిర్వహణ చర్యలపై డ్రిల్ నిర్వహించినట్లు వెల్లడించారు. ఎన్‌డీఆర్‌ఎఫ్, సీఆర్‌పీఎఫ్ విభాగాల అధికారులు కూడా ఇందులో పాల్గొన్నట్లు తెలిపారు. ఫ్యాక్టరీ చుట్టూ ఉన్న హార్బర్ పేట నుంచి 220 మందిని పునరావాస శిబిరాలకు, ఆసుపత్రులకు తరలించినట్లు వెల్లడించారు. మార్గదర్శకాలకు అనుగుణంగా మాక్‌డ్రిల్ నిర్వహించేందుకు రెండు వారాల ముందు నుంచి సమన్వయ శాఖల అధికా రులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఏటా పరిశ్రమలు మాక్ డ్రిల్స్ నిర్వహించాల్సి ఉంటుందని.. పది హజార్డస్ కంపెనీలతో పాటు ఇతర కంపెనీల్లో ఈ ఏడాది మార్చి చివరినాటికి మాక్ డ్రిల్స్ పూర్తిచేయనున్నట్లు వివరించారు. మాక్ డ్రిల్స్ సందర్భంగా పరిశీలకులు గుర్తించిన లోపాలను ఆయా కంపెనీలకు పంపి.. భద్రతా ప్రమాణాలను పూర్తిస్థాయిలో పాటించేలా చర్యలు తీసుకోనున్నట్లు



మాక్‌డ్రిల్‌ను పర్యవేక్షిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

వెల్లడించారు. తాజాగా కోరమాండల్ కంపెనీలో నిర్వహించిన మాక్ డ్రిల్‌లో గుర్తించిన అంశాలను, భద్రతా పరికరాలు, అలారం తదితరాలను సంబంధించి మెరుగుపరచుకోవాల్సిన ప్రమాణాలపై లిఖిత పూర్వక సిఫార్సులు చేయనున్నట్లు తెలిపారు. ఈ మాక్ డ్రిల్‌లో భాగస్వాములైన వారికి భినందనలు తెలియ జేశారు. [illegible] సత్యనారాయణ, కాకినాడ ఆర్‌డిఓ బీవీ రమణ, సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ జహీర్ ఖాన్, ఎన్‌డీఆర్‌ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ మొహమ్మద్ అస్లాం, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాధాకృష్ణ, ప్లాంట్ మేనేజర్ సీహెచ్ శ్రీనివాసరావు, డీఎఫ్‌ఓ సురేంద్ర ఆనంద్, డీఈఆర్‌ఓ పి.రవి, కాలుష్య నియంత్రణ శాఖ ఈఈ అశోక్ కుమార్, డీఎంహెచ్‌ఓ ఎం.శాంతిప్రభ, కాకినాడ గ్రామీణ తహశీల్దార్ మురార్జీ, కోరమాండల్ సిబ్బంది పాల్గొన్నారు.



జెసిబి పనులను అడ్డుకుంటున్న సిపిఎం నాయకులు

భూ కబ్జాను అడ్డుకున్న సిపిఎం

ప్రజాశక్తి - కాకినాడరూరల్

కాకినాడ రూరల్ మండలం వలసపాకల గంగరాజు నగర్లో ఉన్న ఇరిగేషన్ భూమి దాదాపు ఎకరం స్థలం కబ్జా ప్రయత్నం చేశారు. సిపిఎం సిటీ నాయకులు మేడిశెట్టి వెంకట రమణ, మలక వెంకట రమణ, సిపిఎం జిల్లా నాయకుడు దువ్వ శేష బాబ్జి అడ్డుకోవడంతో పనులు నిలిచిపోయాయి. ఈ భూమి విలువ విలువ రూ10 కోట్ల వరకు ఉంటుంది. గురువారం ఉదయం శేషారెడ్డి మనుషులు జెసిబి మిషన్‌తో స్థలం వద్దకు వచ్చి చదును చేయ డానికి ప్రయత్నం చేస్తున్నారని చెబుతూ మలక రమణ, మెడిశెట్టి రమణ ఇద్దరూ కూడా అడ్డుకున్నారు. అనంతరం విషయాన్ని కాకినాడ రూరల్ ఎంఆర్‌ఓ, ఆర్‌డిఓ ఫోన్లో తెలియజేశారు. అధికారులు వెంటనే స్పందించి వీఆర్‌ఓని, రెవెన్యూ సిబ్బందిని పంపి స్థల పరిశీలనచేయించారు. ఈ స్థలాన్ని నిరుపేదలకు ఇళ్లస్థలాలుగా పంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఎం తరపున మేమే పేదలకు పంచి ఇస్తామని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.

మహిళల రక్షణకు ప్రాధాన్యత

- సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం- గస్తీ పెంచండి

నేర సమీక్ష సమావేశంలో ఎస్‌పి రవీంద్రనాథ్‌బాబు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడాలని, ప్రజలకు సహాయ పడేందుకు పోలీస్ స్టేషన్లో రిసెప్షన్ మహిళా పోలీసులను ఉంచాలని, ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పనిచేయాలని జిల్లా పోలీస్ అధికారులకు ఎస్‌పి ఎం.రవీంద్రనాథ్ బాబు సూచించారు. కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఎఎస్‌పి పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నెలవారీ నేర సమీక్ష విభాగంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రవీంద్రనాథ్ బాబు మాట్లాడుతూ సైబర్ నేరాలు ఆన్‌లైన్ ఫ్రాడ్స్ సైబర్ నేరాలపై ప్రతి పోలీస్ అధికారికి అవగాహన కలిగి ఉండాలని లోన్ యాప్ మోసాలపై ప్రజలకు అవగాహన చేయాలన్నారు. రాత్రి సమయాల్లో గస్తీని పెంచి డైనమిక్ బిట్స్, ఆస్తి నేరాలు జరిగే ప్రాంతాలపై నిఘాలు పెంచి దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకుని చోరీ సొత్తు రికవరీ పెంచాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణతో పోలీసులు ముదురు సాగాలని, అవగాహన కార్యక్రమాల ద్వారానే ప్రమాదాల నివారణ సాధ్యమని అందుకు ప్రతి పోలీస్ అధికారి సహకరించా లన్నారు. దర్యాప్తు పూర్తయిన కేసుల్లో చార్జిషీట్లు ఏ విధమైన ఆలస్యం లేకుండా ఫైల్ చేసి కోర్టులో విచారణ ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, వత్తి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటూ శాస్త్రీయ పద్ధతుల్లో కేసు దర్యాప్తును వేగంగా పూర్తి చేయాలని ఎస్‌పి సూచించారు. అలవాటుగా నేరాలు చేసే నేరస్థులను గుర్తించి ఎంపిక చేసిన నేరస్తులపై హిస్టరీ షీటులను తెరిచి నేరస్తులపై నిఘా పెట్టాలన్నారు. లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంపై వినియోగం మహిళా పోలీసుల ద్వారా ప్రజలకు తెలియజేయాలని, సీసీ కెమెరాలు టెంపుల్స్ స్టాట్స్, ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారానికి కృషిచేసి ఉత్తమ ఫలితాలు సాధించిన సీఐలకు, ఎస్‌ఐలకు ఈ సందర్భంగా ప్రశంస పత్రాలు అందించి ఎస్పీ అభినందించారు. సమావేశంలో ఎఎస్‌పి బి.సత్యనారాయణ, డిఎస్‌పిలు అంబికా ప్రసాద్, ఎం.వెంకటేశ్వరరావు, ఎస్.వెంకట అప్పారావు, కాకినాడ ఎస్‌డిపిఓ పి.మురళీకృష్ణారెడ్డి, పెద్దాపురం ఎస్‌డిపిఓ మురళీ మోహన్, సిఐలు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు, తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



తుని పట్టణ సిఐఎం నాగ దుర్గారావుకు అవార్డు అందజేస్తున్న ఎస్‌పి రవీంద్రనాథ్‌బాబు

తుని సిఐ నాగ దుర్గారావుకు ప్రతిభా అవార్డు

కోటనందూరు ం ఇటీవల నిర్వహించిన నేషనల్ లోక్ అదాలత్‌లో దీర్ఘకాలికంగా ఉన్న వివిధ రకాల అత్యధిక కేసులను రాజీ చేయించడంలో కీలక పాత్ర పోషించిన తుని పట్టణ సీఐ ఎం నాగ దుర్గారావుకు కాకినాడ జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు గురువారం ప్రతిభ అవార్డును అందజేశారు. కార్యక్రమంలో ఎఎస్‌పి శ్రీనివాస్ , పెద్దాపురం డి.ఎస్.పి మురళీమోహన్ పాల్గొన్నారు.



సమావేశంలో రైతులు, కౌలురైతులతో మాట్లాడుతున్న హరిబాబు

సాగునీటి ఎద్దడిని నివారించాలి

ప్రజాశక్తి - కరప

సాగునీటి సరఫరాపై దృష్టి పెట్టి ఏ ఒక్క ఎకరం నష్టపోకుండా ఇరిగేషన్ అధికారులు అగ్రికల్చర్ అధికారులు ప్రజా ప్రతినిధులు సాగునీరు ఎద్దడి నివారించాలని తక్షణ చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం డిమాండ్ చేసింది. గురువారం కరప మండలం గురజానాపల్లి , కరప పరిసర గ్రామాల్లో ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, కాకినాడ జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు పర్యటించారు. జిల్లాలో సుమారుగా 5000 ఎకరాల్లో నీటి ఎద్దడి ఉందని ముఖ్యంగా తాళరేవు కాజులూరు మండలాల్లో ఎక్కువ ఉందని కరప మండలం కూడా నీటి ఎద్దడి ఉందని ఈ మండలంలో గురజానపల్లి, వాకాడ అలాగే మరికొన్ని గ్రామాల్లో వారం రోజులకి కూడా నీరు అందడం లేదని రైతులు తెలిపారన్నారు. ప్రస్తుతం వ్యవసాయమంతా సిరి పొట్ట దశకు చేరుకున్న సమయంలో ఎక్కువ నీరు అవసరమవుతుందని ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్నారు అనంతరం వలస పాకల గ్రామంలో కౌలు రైతులతో సమావేశం ఏర్పాటు చేసి కౌలు రైతులు సమస్యలు తెలుసుకున్నారు. సూరంపూడి తిరుపతిరావు, దెయ్యాల చంద్రరావు, వాసంశెట్టి రామకృష్ణ, పిల్లి బూరయ్య, వాసంశెట్టి శ్రీను, వాసంశెట్టి సత్యం, కట్ట రామచంద్రరావు, గుబ్బల తిరుపతి రావు, కట్ట రంగారావు, కట్ట తిరుమలరావు పాల్గొన్నారు.



ఎండిపోతున్న పంట చేలను పరిశీలిస్తున్న హరీష్ మాధూర్

రూ. 25 వేల నష్టపరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

సాగునీటి ఎద్దడి కారణంగా నష్టపోయిన పంట పొలాలకు ఎకరాకు రూ.25వేలు నష్టపరిహారం అందించాలని గంటి హరీష్ మాధుర్ డిమాండ్ చేశారు. మండలం పి.మల్లవరం పంచాయతీ పరిధిలోని వరి పంటకు సాగు నీరు అందక గత ఇరువై రోజులు నుంచి రైతులు చేస్తున్న ఆందోళనలను తెలుసుకున్న అమలాపురం పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గంటి హరీష్ మాధుర్ గురువారం పంట పొలాలను పరిశీలించి, రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. హరీష్ మాట్లాడుతూ రైతుల పంట విషయంలో ఎకరాకు రూ. 25 వేలు పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అధికారుల కు పూర్తి స్థాయిలో అవగాహన లేని కారణంగా సాగునీటికి ఇబ్బంది ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట ధూళిపూడి వెంకట రమణ, మందాల గంగ సూర్య నారాయణ, టేకుమూడి లక్ష్మణరావు, జక్కల ప్రసాద్, ధూళిపూడి సుబ్బారావు, వుంగరాల వెంకటేశ్వరరావు, ధూళిపూడి రామకృష్ణ, దున్నా చంటి,మురళీ,సత్తికొండ, నిమ్మకాయల మూర్తి తదితరులు పాల్గొన్నారు.



జార్జి పేటలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న రాజబాబు

కేంద్ర బడ్జెట్‌ను తక్షణమే సవరించాలి

ప్రజాశక్తి - తాళ్ళరేవు

ప్రభుత్వం తీసుకొచ్చిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు నష్టం చేకూర్చే బడ్జెట్ అని తక్షణం సవరించాలని సిపిఎం నాయకులు వళ్ల రాజుబాబు అన్నారు. తాళ్ళరేవు మండలం జార్జి పేటలో గురువారం రాజుబాబు కరపత్రాలు పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని ముఖ్యంగా పేద వర్గాలకు సంబంధించిన రాయితీలలో కోతలు విధించారన్నారు. వ్యవసాయానికి ఎరువుల సబ్సిడీలో రూ.50 వేల కోట్లు, ధాన్యం సేకరణ కోసం రూ.55 వేల కోట్లు, ఆహార సబ్సిడీలో రూ.90 వేల కోట్లు, ఉపాధి హామీలు రూ.30 వేల కోట్లు కోత విధించారని రాష్ట్రానికి సంబంధించి ప్రత్యేక హెూదా పోలవరం ఉత్తరాంధ్ర ప్యాకేజీ విభజన హామీలు రైల్వే జోన్ ఇవ్వలేని కారణంగా దానికి వ్యతిరేకంగా ఈ నెల 24న శుక్రవారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు తాళ్లరేవులో తహశీల్దార్ ఆఫీస్ వద్ద జరుగుతుందని ఈ ధర్నాకు వ్యవసాయ కూలీలు, రైతులు, కౌలు రైతులు, కార్మికులు చేతి వత్తిదారులు, మహిళలు ధర్నాలో పాల్గొవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాలెపు ఈశ్వరరావు, పిల్లి నాని, గుత్తుల చెన్నయ్య, పిల్లి శ్రీనివాసు పాల్గొన్నారు.

25న మంచినీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో 36 డివిజన్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో పైప్ లైన్‌పై 150 ఎంఎల్, స్లూయిస్ వాల్, వాటర్ మీటర్ ఏర్పాటు చేయనున్న కారణంగా ఈ నెల 25వ తేదీన 6, 7, 30, 32, 35,36, 37, 38, 39, 40,41 డివిజన్‌లలో మంచినీటి సరఫరాకు నిలివేస్తున్నట్టు కార్పొరేషన్ ఎస్‌ఇ. సత్యకుమారి తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజలు ముందస్తు తాగునీటి నిలువలు చేసుకోవాలని కోరారు. అత్యవసరమైతే 0884- 2373131, 18004250325 నంబర్లలో సంప్రదిస్తే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తారని తెలిపారు. అంతరాయానికి ఆయా డివిజన్ల ప్రజలు సహకరించాలని కోరారు.

త్వరిత గతిన పూడికతీత పనులు

కాకినాడ నగరంలోని మేజర్ డ్రెయిన్‌లలో పూడికతీత పనులను ప్రారంభిం చామని, త్వరితగతిన డి-షిల్టేషన్ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నగరంలో జరుగుతున్న డి- షిల్టేషన్ పనులను పరిశీ లించారు. 46-బి సచివాలయ పరిధిలోని ఎల్‌బి.నగర్‌లో జరుగుతున్న పూడికతీత పనులను పరిశీలించారు. అనంతరం పారిశు ధ్య పనులను పర్యవేక్షించారు.ఆయన వెంట నగరపాలక సంస్థ ఆరోగ్య అధికారి డాక్టర్ పధ్వీచరణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్తెప్ప నాయుడు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.



విజేతలతో ఆర్‌జెడి నాగమణి, విద్యాశాఖాధికారులు

శాస్త్ర విజ్ఞాన ప్రగతితో దేశాభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి - కాకినాడ

విజ్ఞాన శాస్త్ర ప్రగతి తో దేశాభివృద్ధి సాధ్యం అనిపాఠశాల రీజనల్ జాయింట్ డైరెక్టర్ జి నాగమణి అన్నారు. స్థానిక ఏ ఎం జి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ గురువారంతో విజయవంతంగా ముగిసింది. ఈ ప్రదర్శనలు తిలకించిన పాఠశాల ఆర్‌జెడి జి.నాగమణి మాట్లాడుతూ విద్యార్థులలో దాగి యున్న సజనాత్మకనైపుణ్యం, నూతన ఆవిష్కరణ శక్తిని వెలికి తీయడానికి ఈ ప్రదర్శనలు సహకరిస్తాయన్నారు. డిఇఒ కె.వి.ఎస్.ఎన్ అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థీ ఒక శాస్త్రవేత్తగా ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా సైన్స్ అధికారి ఎమ్. శ్రీనివాస్ వినీల్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు 12 వేల మంది విద్యార్థులు ప్రదర్శనలను వీక్షించారని తెలిపారు. విజేతలు రాష్ట్ర స్థాయిలో విజయం సాధించే విధంగా కషి చేయాలని పిలుపునిచ్చారు. సైన్స్ క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహిం్చారు. కార్యక్రమంలో కాకినాడ ఉప విద్యాశాఖాధికారి ఆర్.జె డేనియల్ రాజు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సైన్స్ అధికారి జి.వి.వి సుబ్రమణ్యం, కాకినాడ రూరల్ మండల విద్యా శాఖాధికారి ఎల్ గణేష్ బాబు, కాకినాడ డిఐ, వాణీ కుమారి, ప్రధానోపాధ్యాయ సంఘము అధ్యక్షులు సిహెచ్. రవి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు టి.వి.ఎస్ రంగారావు, ప్రిన్సిపాల్ ఎస్ చందన పి.డిలు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.

జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ పోటీలలో ప్రతిభ

ప్రజాశక్తి- తాళ్లరేవు

బొడ్డు చిన్న వెంకటా యపాలెం జడ్‌పి హైస్కూల్‌కు చెందిన 9 వ తరగతి విద్యార్థి చెక్కా భాగ్యశ్రీ జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ పోటీలలో ప్రతిభ కనబరచింది. ఈ సంద ర్భంగా గైడ్ టీచర్ కె.నాగవేణి, విద్యార్థిని చెక్కా భాగ్యశ్రీ లను హెచ్ఎం. సాయి ప్రసాద్ అభినందించారు.



సైన్స్ ఫెయిర్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థితో గైడ్ టీచర్

స్టాఫ్ నర్సులను రెగ్యులర్ చేయాలని వినతి



మంత్రి రాజాకు వినతిపత్రం అందజేస్తున్న స్టాఫ్ నర్సులు

ప్రజాశక్తి - కోటనందూరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టర్ స్టాఫ్ నర్స్‌లను రెగ్యులర్ చేయాలని కోరుతూ తునిలో మంత్రి కార్యాలయంలో గురువారం రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజాకు రాష్ట్ర కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడా వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో 6234 మందు మంది స్టాఫ్ నర్సులు విధులు నిర్వహిస్తున్నారని సమయాల్లోనూ ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవ చేశారని, తమను రెగ్యులర్ చేసి తమ కుటుంబాలకు భరోసా కల్పించాలని మంత్రి రాజాను కోరారు. ఈ సందర్భంగా మంత్రి రాజా మాట్లాడుతూ అంకితభావంతో ప్రజలకు సేవలు అందిస్తున్న సిబ్బందిపై ప్రభుత్వం ఎప్పుడూ సానుకూలంగానే ఉంటుందని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి ఈ సమస్యను తీసుకుని వెళ్లి త్వరలోనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. వెంకట ప్రభ, ఇ.జ్యోతి, దుర్గ భవాని తదితరలు పాల్గొన్నారు.

అసత్య రాతలు మానుకోండి

- మాజీ మంత్రి కురసాల కన్నబాబు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

దేశం లో ఎక్కడ జరగని విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై వక్రీకరణ చేస్తు కొన్ని పచ్చ మీడియా సంస్థలు ప్రతి పక్షానికి కొమ్ము కాస్తున్నాయని నియోజకవర్గ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు విమర్శించారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత మూడు రోజులుగా రాష్ట్రం లో జరుగుతున్న పరిణామాలను చూస్తే పచ్చ మీడియా ప్రచురిస్తున్న వార్తలు ముఖ్యంగా ఈనాడు దినపత్రిక రాస్తున్న వార్తలు జర్నలిజం దిగజారుడికి నిదర్శనమని ఆరోపించారు. 2021 నాటి పట్టాభి ఫోటోలు సోషల్ మీడియాలో ఒరకంగా ఉంటే ఈనాడులో వేరే రకంగా వార్తలు రావాసి ప్రజలను పక్కదోవ పట్టిస్తుందని మండిపడ్డారు. పట్టాభికి దెబ్బలు తగిలిన ఫోటోలు 2021 నాటివని నిరూపణ అయిన తర్వాత ఈనాడులో ఎక్కడో చిన్న కాలంలో సవరణ వార్త ఇచ్చిందన్నారు. ఈనాడు దినపత్రిక కాదు కర పత్రిక అని వారి అసత్య వార్తలతో తేట తెల్లం అయిపోయిందన్నారు. పట్టాభి అనే వాడిని ఒక జాతీయ నాయకుడిగా మహా ఉద్యమాన్ని నడిపించే వ్యక్తిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మా ముఖ్యమంత్రి బి.సిలకు అగ్ర స్థానం ఇచ్చి ఎం.ఎల్ సి సీట్లు కేటా యించి బడుగు బలహీనవర్గాలకు పెద్ద పీట వేస్తే జీర్ణంచుకొలేక పక్క దారి పట్టించేందుకు గన్నవరం ఘటనను వాడుకున్నారన్నారు. విపత్కర సమ యంలో అత్యుత్తమ ముఖ్యమంత్రిగా దేశంలో 3వ స్థానంలో నిలిచిన ఘనత ముఖ్యమంత్రి జగన్ అని గుర్తుచేశారు.

సిఎంను విమర్శించే స్థాయి అనితకు లేదు

ప్రజాశక్తి - కోటనందూరు

ముఖ్యమంత్రి జగన్‌ను విమర్శించే స్థాయి వంగలపూడి అనితకు లేదని రాష్ట్ర ఎస్‌సి మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపాటి అమ్మాజీ విమర్శించారు. గురువారం తుని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి అమ్మాజీ మాట్లాడారు. ఎంఎల్‌ఎగా ఐదేళ్ల పనిచేసి ప్రభుత్వ భూములను ప్రభుత్వానికి అమ్మిన ఘనత వంగలపూడి అనిత అని ఎద్దేవా చేశారు. నియోజక వర్గంలో ఏ ఒక్క దళితుడికి ఉపయోగపడలేదని అన్నారు. చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రాన్ని అభివద్ధి చేయలేదని, ముఖ్యమంత్రి జగన్ మూడున్నర సంవత్సరాల కాలంలో ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాలకు రాజకీయంగాను సామాజికం గానూ ఆర్థికంగానూ బలోపేతం చేసిన ఘనత ఆయనదేనన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలోనూ ఎస్సీ బీసీ మైనార్టీలకు స్థానం కల్పించి, ఇటీవల ఎంఎల్‌సి కోటాలోను దళితులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి సిఎం చిత్త శుద్ధిని చాటుకున్నారన్నారు. అనిత మేకప్ వేసుకుంటూ ప్రభుత్వాన్ని, సిఎం జగన్‌ను విమర్శించడం మానుకోవాలని హితవు పలికారు.

కార్టూ'నిజం'



ఎన్నికలప్పుడు... మన మద్దతు కావాలి..
ఆ తర్వాత మాత్రం మనకెవ్వరూ మద్దతు ఇవ్వర్రా.!!

దళితుల శ్మశానాలకు స్థలాలివ్వాలి

ప్రజాశక్తి - పిఠాపురం

మండలంలోని పలు గ్రామాలలో దళితుల శ్మశాన భూముల సమస్యలు పరిష్కరించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కన్వీనర్ కూరాకుల సింహాచలం డిమాండ్ చేశారు. గురువారం పి.తిమ్మాపురం, జగపతి రాజపురం, నరసింగపురం గ్రామాల్లో గ్రామ పెద్దలతో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సింహాచలం మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దళితపేటల్లో దళితులు చనిపోతే పూడ్చి పెట్టడానికి స్మశానాలు లేక కాలుగట్ల పైన, పుంత రోడ్లపై పూడ్చి పెట్టే వారన్నారు. గతంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తే కోనేరు రంగారావు కమిషను రాష్ట్రమంతా పర్యటించి ప్రభుత్వానికి నివేదిక అందజేసింద న్నారు. కమిషన్ నివేదిక ఆధారంగా ప్రభుత్వం స్మశానాలు లేని చోట మూడు ఎకరాల భూమి కొనుగోలు చేసిఇవ్వాలని 1235 జీఓ జారీ చేసింద న్నారు. అయినప్పటికీ నేటికీ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలో పితిమ్మాపురం, మంగితుర్తి, కోలంక, భోగాపురం, జగపతి రాజపురం వంటి దళిత గ్రామాల్లో స్మశానాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం దళిత పేటలో స్మశానాలు లేని గ్రామాలను గుర్తించి 45 రోజుల్లో అర ఎకరం నుండి ఒక ఎకరా భూమి కొనుగోలు చేసి ఇవ్వాలని ప్రభుత్వం జీవో నెంబర్ 142/ 2022 జారీ చేసిందన్నారు. కానీ ఈ జీఓ ఎక్కడా అమలు కాలేదన్నారు. ప్రభుత్వం అధికారులు తక్షణం స్పందించి దళితుల స్మశానాలకు భూమి కొనుగోలు చేసి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మట్టా ఫెడ్రిక్, బత్తుల నాగరాజు, యు.బుల్లబ్బాయి, ఆర్.సుబ్బారావు, కె.శ్రీను, కె.రాఘవ పాల్గొన్నారు.



పి తిమ్మాపురంలో స్థలాలు పరిశీలిస్తున్న కెపిఎస్ నాయకులు

నేరాలు ఘోరాలు

ఆర్‌టిసి బస్సులపై రాళ్లతో దాడి

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలోని స్థానిక రాజా రామ్మోహన్ రాయ్ పార్కు వద్ద గురువారం తుని నుంచి కాకినాడ వెళ్తున్న ఆర్‌టిసి బస్సుపై గుర్తుతెలియని వ్యక్తి రాళ్లతో దాడి చేశాడు. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్, కండక్టర్, ప్రయాణికులు అతనిని వెంబడించగా పరారయ్యాడు. జరిగిన సంఘటనపై ఆర్‌టిసి సిబ్బంది పట్టణ పోలీసులకు ఫిర్యాదు అందజేశారు. దగ్గర లోని సిసి కెమెరాల ఆధారంగా పోలీసులు అతని ఫోటోను విడుదల చేశారు. అతని వివరాలు తెలిసిన వారు పిఠాపురం పట్టణ పోలీస్ స్టేషన్ లో కాని, పిఠాపురం సర్కిల్ కార్యాలయంలో కాని సమాచారం ఇవ్వాలని సిఐ వైకంఠ్ శ్రీనివాసరావు కోరారు.

నాటు తుపాకీతో ఇద్దరి అరెస్టు

ప్రజాశక్తి - జగ్గంపేట

గోవిందపురం గ్రామ శివారున నాటు తుపాకీతో పక్షులను వేటాడుతున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ తెలిపారు. వారిని గురువారం ఉదయం పెద్దాపురం కోర్టులో హాజరుపరచగా పెద్దాపురం మెజిస్ట్రేట్ వారు వారికి 14 రోజులు రిమాండ్ విధించినట్లు విద్యాసాగర్ తెలిపారు.

28 టన్నుల బియ్యంతో లారీ అదృశ్యం

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గ పరిధిలోని అడివిపాలెం గ్రామంలోని గాయత్రి రైస్ మిల్ నుంచి ఈ నెల 2వ తేదీన ఉప్పుడుబియ్యం లోడుతో కేరళరాష్ట్రానికి బయలుదేరిన లారీ అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు గురువారం ఎస్ఐ శేరు నూకరాజు తెలిపారు. 28 టన్నుల ఉప్పుడు బియ్యం లోడుతో బయలుదేరిన లారీ 6వ తేదీకి కేరళ చేరుకోవాల్సివుందని అయితే అదృశ్యమయ్యిందన్నారు. అదేవిధంగా డ్రైవర్, క్లీనర్ మొబైల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ వస్తున్నాయని రైస్మిల్లు యజమాని చౌదరి ఈ నెల 15న యానాం పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారన్నారు. దీంతో క్రైమ్ టీమ్‌తో ఎస్ఐ కట్టా సుబ్బారావు కేరళ ప్రాంతానికి బయలుదేరి వెళ్లారని కేరళలో ఒక ప్రాంతంలో ఖాళీ లారీ ఉన్నట్లు తెలిసిందని తెలిపారు. మిగిలిన సమాచారం రావాల్సి వుందని అన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

రూరల్ మండలం కామనగరువు అబ్బిరెడ్డి కాలనీ విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో మినీ లారీ ఢీకొనడంతో గురువారం ఒక వ్యక్తి మరణించాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపేటకు చెందిన అద్దంకి సాయిసురేష్, మహిపాల ప్రేమ్ కుమార్, మెర్ల ఆది గంగరాజు, ఆదిమూలం సాయిబాబు బుధవారం ముమ్మిడివరం మండలం గేదెల్లంకలో ఒక వివాహ షూటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. షూటింగ్ పూర్తిచేసుకుని అద్దంకి సాయి సురేష్, ఆదిమూలం సాయిబాబు బైకుపై అమలాపురం వైపు బయలు దేరారు. వారి బైకు విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపానికి వచ్చేసరికి మినీలారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో సాయిబాబు మృతి చెందాడు. సాయి సురేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

విద్యారంగ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-గోకవరం

విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తోందని జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు అన్నారు. గురువారం గోకవరం సంజీవయ్య నగర్‌లోని కెవిఎస్ డిగ్రీ కళాశాల 17వ వార్షికోత్సవంలో చంటిబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత కోళ్ల వీరాస్వామి చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కళాశాలలో ప్రథమ బహుమతులు సాధించిన విజేతలకు ప్రశంసాపత్రాలు, మెమొంటోలు అందజేశారు. అనంతరం ఎంఎల్ఎ చంటిబాబు మాట్లాడుతూ విద్యారంగ అభివద్ధికి ప్రైవేటు ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద వంటి సంక్షేమ పథకాలు అందజేస్తోందన్నారు. ప్రైవేటు కళాశాలల విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహక పథకాలతో మహిళా సాధికారత సాకారమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రెడ్డిబాబు, ప్రిన్సిపల్ కెవిఎస్.ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు, సచివాలయాల కన్వీనర్ దాసరి రమేష్, వైసిపి నాయకులు సుంకర వీరబాబు, వైసిపి ఎస్‌సి సెల్ కార్యదర్శి వరసాల ప్రసాద్, వైసిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు, వైస్ ఎంపిపి మడికి మైనర్‌బాబు, చింతల అనిల్ కుమార్, కర్రి సూరారెడ్డి, బదిరెడ్డి అప్పన్నదొర, తోలేటి రామ్‌ప్రసాద్, పులపర్తి బుజ్జి, బత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

120 మందికి కంటి వైద్య పరీక్షలు

పెరవలి : మండలంలోని కానూరులో గురువారం సాయిబాబా గుడి వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 120 మందికి వైద్య పరీక్షలు చేశారు. బూరుగుపల్లి రాజు ఆర్థిక సాయంతో, పాలకొల్లు రాధా రమణ లయన్స్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. 20 మందికి కంటి శస్త్ర చికిత్సలు అవసరమని నిర్ధారించారు. వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తామని శిబిరం నిర్వాహకులు బూరుగుపల్లి రాజు అన్నారు. 45 మందికి కళ్లజోళ్లు అవసరం అని గుర్తించామని వారికి మాజీ సర్పంచ్ అంబటి బ్రహ్మయ్య గ్రామస్తులు సహకారంతో ఉచితంగా అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బావన మధుపూర్ణచందు, కానూరు అభివద్ధి కమిటీ సభ్యులు అనపర్తి సత్తిపండు, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ అరిగెల అరుణకుమారి, శిరిగినీడి శేషగిరిరావు, ఉదయభాస్కరరావు, అడపా బాలసుబ్రమణ్యం, సీతారాముడు, సురేష్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ఉప్పలగుప్తం: విలసవిల్లిలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిర్వాసితులైన చేనేత కార్మికులు బాసిన శ్రీనివాస్, ముvvల మహాలక్ష్మి కుటుంబాలకు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్, వైసిపి నాయకులు కుంచే రమణారావు గురువారం సాయం అందించారు. బాధిత రెండు కుటుంబాలకు వంట సామగ్రి, నిత్యావసర సరుకులు, దుస్తులను అందించారు. సర్పంచ్ సలాది ఊర్మిళాదేవి ఆధ్వర్యంలో బాధితులకు అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు కె.అర్జునరావు, పి.రాజేష్, టి.రాజ్‌కుమార్, కె.అర్జున్, పి.జాన్, జి.పండు, ఎన్.రాజ్‌కుమార్, పి.మురళి పాల్గొన్నారు.

హోరా హోరీగా క్వార్టర్ ఫైనల్స్

-సెమీస్‌కు జార్ఖండ్, హర్యానా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్

- 25న సెమీస్, 26న ఫైనల్

ప్రజాశక్తి- కాకినాడ కార్పొరేషన్

కాకినాడ క్రీడా ప్రాధికారిక సంస్థ మైదానంలో 13వ హాకీ జాతీయ సీనియర్ మహిళ హాకీ పోటీలు గురువారం ఉత్కంఠ భరితంగా సాగాయి. బుధవారం ముగిసిన లీగులతో క్వార్టర్ ఫైనల్‌కు చేరిన 8 టీములను, పాయింట్లు పట్టిక ఆధారంగా విభజించి క్వార్టర్ ఫైనల్‌ను గురువారం నిర్వహించారు. ఉదయం 8 గంటలకు మొదటి క్వాలిఫై మ్యాచ్ జార్ఖండ్- పంజాబ్ జట్ల మధ్య ఆట హోరా హోరీగా జరిగింది. ఫస్టాఫ్‌లో జార్ఖండ్ మొదటి గోలు వేసి ఆధిక్యాన్ని పొంది పంజాబ్ టీం ప్రత్యర్థి టీమును ఒత్తిడిలోకి నెట్టింది. పంజాబ్ జట్టు కూడా జార్ఖండ్‌కు గట్టిగానే



మహారాష్ట్ర- ఒడిశా జట్ల మధ్య మ్యాచ్ సన్నివేశం

ప్రతిఘటించినప్పటికీ జార్ఖండ్ చివరివరకు పంజాబ్ టీముకు అవకాశం ఇవ్వకుండా రెండు గోల్స్ సాధించి మొదటి సెమీస్‌కు అర్హత సాధించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా అల్బిలా రాణి నిలిచింది.

- రెండవ క్వార్టర్స్‌కు మధ్యప్రదేశ్- కర్ణాటక జట్లు నువ్వా నేనా అన్నట్లుగా తలపడ్డాయి. మధ్యప్రదేశ్ గోల్స్ మీద గోల్స్ వేసుకుంటూ కర్ణాటక జట్టుకు అవకాశం ఇవ్వకుండా 6 గోల్స్ వేసి విజయం సాధించింది. కర్ణాటక క్వార్టర్సలో ఒక గోల్ కూడా సాధించకుండా ఇంటి బాట పట్టింది .రెండో సెమీస్‌కు మధ్యప్రదేశ్ అర్హత సాధించగా, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా అంజలి గౌతమ్ నిలిచింది.

- హోరా హెూరీగా సాగిన థర్డ్ క్వార్టర్స్‌కు మహారాష్ట్ర - ఒడిశా జట్లు ఫస్ట్ ఆఫ్‌లో రెండు టీంలు ఒక గోల్ కూడా సాధించలేదు. సెకండ్ ఆఫ్‌లో మహారాష్ట్ర వచ్చిన పెనాల్టీ కార్నర్ సద్వినియోగం చేసుకుని గోల్ సాధించి 1-0 ఆదిత్యంలోకి వెళ్లగా, మ్యాచ్ చివరి నిమిషంలో ఒడిశా గోల్ కొట్టి స్కోర్ బోర్డును సమానం చేసింది. అయితే మ్యాచ్ సమయం ముగిసిపోవడంతో, రెండు జట్లు స్కోరు సమంగా ఉండడంతో పెనాల్టీ కార్నర్ వైపు మ్యాచ్ దారి తీయగా 4-5 ఒక గోల్ తేడాతో మహారాష్ట్ర విజయం సాధించింది. మ్యాచ్ ఆద్యంతం ఆకట్టుకున్న మహారాష్ట్ర గోల్‌కీపర్ సుస్మిత పాటిల్ ప్లేయర్ ఆఫ్ మ్యాచ్ అందుకుంది.

- బెంగాల్ - హర్యానా జట్ల మధ్య లాస్ట్ క్వార్టర్స్‌లో జరిగింది. హర్యానా జట్టు బెంగాల్ జట్టుకు అవకాశం ఇవ్వకుండా 5గోల్స్ వేసి విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ హర్యానా జట్టు దేవిక సేన్ అందుకుంది. క్వాటర్స్‌లో విజయం సాధించిన నాలుగు జట్లు ఈ నెల 25న సెమీ ఫైనల్స్‌లో తలపడతాయని, వీరిలో గెలుపు జట్లకు ఈ నెల 26న ఫైనల్స్ జరుగుతుందని నిర్వాహకులు రవిరాజు తెలిపారు.

యానాం వార్తలు

రాష్ట్ర స్థాయి పోటీలకు యానాం క్రీడాకారులు



ఎంపికైన క్రీడాకారులు

కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో ఈ నెల 25, 26 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి ఓపెన్ అథ్లెటిక్స్ పోటీలకు ఎనిమిది మంది క్రీడాకారులు ఎంపిక అయినట్టు అసోసియేషన్ సెక్రటరీ చింతా వెంకన్న, కోచ్ పబ్బినీడి శేఖర్ తెలిపారు. బాలుర విభాగంలో ఆకాల వంశీ, గంధం రాజేష్, వర్మ, బాబి, ఎంపికయ్యారన్నారు. బాలికల విభాగంలో బత్తిన నీలిమ, పి.మనీషా, సూర్య తేజశ్వనీలు ఎంపికైయ్యారని పుదుచ్చేరిలో జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ మేరకు క్రీడాకారులు పుదుచ్చేరి వెళ్లడానికి గాను ప్రయాణ ఖర్చులకు సంబంధించి స్థానిక ఇండియన్ బ్యాంక్ మేనేజర్ పొలిమార సత్యనారాయణ,వ్యాయామ ఉపాధ్యాయులు నక్కల సుబ్బన్న కలిసి రూ.ఎనిమిది వేల సమకూర్చినట్టు వారు తెలిపారు.

బాలల సమస్యలపై గ్రామ కమిటీల ఏర్పాటు

బాలల సమస్యల పరిష్కారానికి యానాం ప్రాంతంలోని ఆయా గ్రామాలలో గ్రామకమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చైల్డ్ లైన్ కో-ఆర్డినేటర్ కె.శ్రీనివాస్ తెలిపారు. గురువారం స్థానిక ఓల్డ్ రాజీవ్ నగర్‌లో విలేజ్ లెవిల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం జరిగింది. ఆయా గ్రామాల్లో కమిటీల ద్వారా గుర్తించిన బాలల సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కషి చేయాలని తెలిపారు. బాలల హక్కులు, బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలలపై లైంగిక వేధింపులు వంటి అంశాలలో బాలలను ఏవిధంగా రక్షించాలో వివరించారు. సమావేశంలో ఐసిడిఎస్ సిబ్బంది మంగ, ఏఎన్ఎం లలిత, ఆశావర్కర్ రాణి, గ్రామ పెద్దలు, మహిళా సంఘం సభ్యులు, చైల్డ్ లైన్ సిబ్బంది పాల్గొన్నారు.

పుష్పక వాహనంపై ఊరేగిన మీసాల వెంకన్న

యానాంలో శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూ త్సవా లలో భాగంగా మీసాల వెంకన్న గురువారం రాత్రి సింగంశెట్టి లక్ష్మీ కుమారి వారి కుమారుల ఆధ్వర్యంలో పుష్పక వాహనంపై స్వామి ఊరేగింపు జరిపారు. తొలుత పుష్పక వాహనం వద్ద ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఆర్‌ఏఒ మునిస్వామి, డీటీ సత్యనారాయణ తదితరులు ప్రత్యేక పూజలు చేశారు.

బాధితులకు సాయం

ప్రజాశక్తి - కోటనందూరు

ఇటీవల అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన పాత కొట్టం దళిత కాలనీలో దడాల రాజేశ్వరి కుటుంబానికి గురువారం నాసా, దళిత ప్రగతి ఐక్య సంఘం ఆధ్వర్యంలో గృహోపకరణ సామాగ్రి, నిత్యవసర వస్తువులు, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో దళిత ప్రగతి ఐక్య సంఘం మండల అధ్యక్షుడు కడితి నూకరాజు, మాజీ సర్పంచ్ తోలం రాజులు, ముక్కుడుపల్లి బాబురావు, నాసా సిబ్బంది మూర్తి తాటిపాక శ్రీను తదితరులు పాల్గొన్నారు

గ్యాస్ డెలివరీకి ఛార్జీలు చెల్లించక్కర్లేదు

పెద్దాపురం : గ్యాస్ డెలివరీ కి సంబంధించి వినియోగదారులు ఎటువంటి అదనపు చార్జీలు చెల్లించనవసరం లేదని వినియోగదారుల సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్య నారాయణ మూర్తి తెలిపారు. గురువారం జె.తిమ్మాపురం గ్రామ సచివాలయంలో వినియోగదారుల చట్టం- 2019పై జరిగిన అవగాహన సదస్సుకు ఆయన అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ డెలివరీకి అదనపు చార్జీలు వసూలు చేస్తున్నట్లు తనకు తెలిసిందని, 5 కిలోమీటర్లు లోపులో అదనపు చార్జీలు చెల్లించనవసరం లేదన్నారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు, ప్రజలకు వినియోగ దారుల చట్టంపై అవగాహన కల్పించారు. సదస్సులో పంచాయతీ కార్యదర్శి ఎండి సుభాని, సచివాలయం సిబ్బంది, వినియోగదారుల సంఘం సభ్యులు కెవివి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దుర్గాడ ఎంపిటిసి పదవికి జ్యోతుల రాజీనామా



జడ్‌పి సిఇఒకు రాజీనామా పత్రాన్ని అందజేస్తున్న జ్యోతుల

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండల పరిధిలోని దుర్గాడ గ్రామం ఎంపిటిసి-3 జ్యోతుల శ్రీనువాసు తన పదవికి రాజీనామా చేశారు. గురువారం ఆయన జడ్‌పి సిఇఒ ఎన్.వి.వి.సత్యనారాయణను కలిసి తన రాజీనామా లేఖను అందజేశారు. అనంతరం జ్యోతుల శ్రీనివాసు మీడియాతో మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసే వ్యక్తులు వైకాపా నాయకులకు అవసరం లేదని, కేవలం నియోజక వర్గ ప్రజాప్రదినిధి భజన చేసేవారనీ మాత్రమే గుర్తిస్తారనీ ఈ విధమైన గుర్తింపు తనకు అవసరం లేదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఓట్లేసి గెలిపించిన ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యం తన సొంత నిధులు సుమారు రూ.రెండు కోట్లు ఖర్చు చేసి గ్రామంలో అభివృద్ధి పనులు చేశానని తెలిపారు. తనకు పెరుగుతున్న ఆదరణ జీర్ణించుకోలేని సొంత పార్టీ నాయకులే తనకు విరుద్ధంగా వ్యవహరించడం దానిలో భాగంగానే ప్రభుత్వ అభివద్ధి కార్యక్రమాల సమాచారం ఇవ్వక పోవడం, గృహసారథులు, సచివాలయం కన్వీనర్ల నియామకాల్లో తన ప్రమేయం గానీ సలహాలు గానీ పట్టించు కాకుండా అసలు తాను ప్రజా ప్రతినిధిని అనే విషయం పరిగణనలోకి తీసుకోని సందర్భంలో తాను తన పదవికి రాజీ నామా చేయడమే ఉత్తమం అని భావించి గ్రామ ప్రజల నిర్ణయం తీసుకునట్లు తెలిపారు.

కిసాన్ కార్డులతో గిట్టుబాటు ధర

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కిసాన్ కార్డుల ద్వారా రైతులు పంటను దళారి వ్యవస్థ లేకుండా కిట్టుబాటు ధరకు దేశంలో ఎక్కడైనా నేరుగా అమ్ముకునే విధంగా అవకాశం కల్పిస్తుం దని అగ్రికల్చర్ ఏడి దుర్గాదేవి తెలిపారు. గురువారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో రైతు వేదిక పేరుతో నిర్వహించిన కిసాన్ సభ ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా అగ్రికల్చర్ ఏడి దుర్గాదేవి, ఢిల్లీ నుంచి వచ్చిన నితిన్ బక్షి, రశ్మి, అమిత్‌లు మాట్లాడుతూ కిసాన్ కార్డు ద్వారా రైతులు పొందే లబ్ధి వివరించారు. కిసాన్ కార్డులు పొందడం, రైతుల వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల, దేశంలో పండించే రైతును మద్దతు ధర ఎక్కడ వస్తే అక్కడ అమ్ముకునే వీలు ఉంటుందన్నారు. ఈ కార్డులు ఆర్బికే కేంద్రాలలో రైతులకు నేరుగా అందిస్తారని తెలిపారు.

యూజర్ ఛార్జీలపై దృష్టి పెట్టాలి

- వసూళ్ల కోసం ప్రత్యేక బృందాలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

వాణిజ్య సముదాయాల నుంచి వసూలు కావలసిన యూజర్ చార్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని కాకినాడ నగరపాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం సాయంత్రం శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో సమీక్షించారు. గహ సముదాయాల యూజర్ చార్జీలు కొంత మేరకు బాగానే వసూలు అవుతున్నప్పటికే వాణిజ్య సముదాయాల నుంచి బకాయిలు పేరుకు పోయా యన్నారు. నెలాఖరులోపు బకా యిలు వసూలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

PUBLIC NOTICE

Under Instructions of My Client **Mr.Karibandi Venkateswara Rao, S/o Reddiyya,** R/o. Unakaramilli Village, Nidadavole Mandal, E.G.Dist.,

That my Client got the below Scheduled property, Under a Registered SALE DEED No.940/2023 at 19-01-2023, Executed by Kotipalli Veera Raghavulu, S/o(Late) Veerraju. Originally property was obtained by the executor by internal family gift settlement by his daughters (1.Addagarla Lakshmi, W/o Suribabu., 2.Gandrothu Venkataramana, W/o Raghavulu... 3.Gundumogula Radha Krishnaveni, W/o Veeraswamy) under a registered gift settlement deed No.4357/2020 at 05/09/2020. Which is Ancestrally obtained by a Sale deed Executed by Neelam Purushottam and Others at 18/08/1980 with Sale Deed No.2056/1980. That 2056/1980 was lost as it was dropped somewhere on the road during his transit for getting Photostat Copies on 02/02/2023 same was not found after he returned to the home on 02/02/2023. So the above said Original Link Document 2056/1980 Could not be traced out the same.

Therefore this public notice is issued to all, that anybody has custody of the said Original Lost document (Or) Has Claim, right (Or) Objection over the below schedule property, they shall come forward with documentary proof with in Seven Days(7 Days) from the date of this notice to the undersigned, else it shall be deemed that there are no claims (Or) Objections- over the Below scheduled property. And the transaction will be proceeded with. The Claims/Objections received after the above said time, shall not be taken into consideration and will not bind-over my client's right over the below mentioned scheduled property.

SCHEDULE

Site measuring an Extent of 339 Sq.Yds together with RCC Residential house, D.No.1-89, Assessment No.109. Covered by R.S.No.468/1 (Hamlet of Kalavalapalli then it was formed as Unakamilli Village with Reference with No.40/2023/B. Unakaramilli Village, Nidadavole Mandal as it piece and parcel of.

East: House of Neelam Venkateswara Rao. ***South:*** Site of Lingampalli Naga Satyanarayana. ***West:*** Panchayat Road. ***North:*** House of Singamsetti Rama Rao.

KOLLI SANJEEV KUMAR
Advocate, H.No.2-5-13, 3rd Ward, Kovvur. Cell: 91772 24147

అదానీకి సంపద దోచి పెడుతున్న మోదీ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ప్రధాని నరేంద్ర మోదీ అధికారాన్ని అడ్డుపెట్టుకుని గౌతమ్ అదానీకి దేశ సంపదను దోచిపెడుతున్నారని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. కృష్ణనగర్‌లో ఉన్న కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో పిసిసి సభ్యుడు బాలేపల్లి మురళీధర్, సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బోడ వెంకట్, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు ఎస్.మార్టిన్ లూథర్ మాట్లాడారు. మోదీ తప్పు చేయకపోతే రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్నట్టు జాయింట్ పార్లమెంట్ కమిటీ ఏర్పాటు చేసి విచారణ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. దేశ ప్రజందరికీ క్విడ్ ప్రోకో అన్నదే ఇప్పటివరకు తెలుసని ఇప్పుడు మోదీ క్రోనీ కేపిటలిజంను కూడా పరిచయం చేశారని విమర్శించారు. ఇతర దేశాలు, స్విస్ బ్యాంకుల్లో దాచిన నల్లధనాన్ని తెచ్చి రూ.15 లక్షల చొప్పున ప్రజల ఖాతాల్లో జమ చేస్తానని వాగ్దానం చేసిన మోదీ అన్ని మర్చిపోయి దేశ సంపదను బడా పారిశ్రామిక వేత్త ఆదానీకి దోచిపెట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు. కుబేరుల జాబితాలో 609వ స్థానంలో ఉన్న అదానీ దేశంలో మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పుడు 2వ స్థానానికి ఎలా చేరుకున్నారని ప్రశ్నించారు. మోదీకి, అదానీకి మధ్య ఉన్న సంబంధాలన నిగ్గు తేల్చేవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అనపర్తి ఇన్‌చార్జ్ డాక్టర్ వడయార్, పిసిసి కార్యదర్శి బెజవాడ రంగారావు, నాయకులు కిశోర్‌కుమార్ జైన్, ఆకుల సూర్య భాగ్యలక్ష్మి, చింతాడ వెంకటేశ్వరరావు, నలబాటి శ్యామ్, చామర్తి లీలావతి, ఇజ్జరౌతు విజయలక్ష్మి, గట్టి నవ తారకేష్, బాలాజీ శర్మ, బత్తిన చంద్రరావు, బండారు వెంకన్న, దాసి ప్రవీణ్, రాజు, డాక్టర్ వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నవధాన్యాల సాగుపై అవగాహన

ఉండ్రాజవరం : ప్రకృతి వ్యవసాయ విధానంలో కోతకి 15 రోజుల ముందు రైతులు వరి చేనులో నవధాన్యాలు వెయ్యాలని గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవధాన్యాలు సాగు చేద్దాం, ప్రకతిని సారవంతం చేద్దాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెండే వెంకటరావు, సొసైటీ అధ్యక్షులు పి.సుబ్బారావు, విశ్వేశ్వరరావు, అశోక్, హరీష, మహేష్, సబ్ డివిజనల్ యాంకర్ భవాని పాల్గొన్నారు.

ఆరోగ్య సిబ్బంది సూచనలు పాటించాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

పారిశుధ్యం నిర్వహణకు అన్ని చర్యలూ తీసుకుంటున్నట్టు దమ్మెన్ను సర్పంచ్ గురజర్ల సత్యనారాయణ తెలిపారు. గురువారం పిహెచ్‌సి పరిధిలోని దమ్మెన్నులో తణుకు సబ్ యూనిట్ ఆఫీసర్ జి.వెంకటేశ్వరరావు క్షేత్ర స్థాయి సిబ్బందితో సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలు డ్రైన్లలో చెత్త వేయవద్దని, పరిసరాల శుభ్రత విషయంలో ఆరోగ్య సిబ్బంది ఇచ్చే సూచనలను అందరూ పాటించాలని కోరారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలు, ప్రజా ప్రతినిధుల సహకారంతో ఆరోగ్య కార్యక్రమాల అమలు, సత్ఫలితాలు సాధన సాధ్యమన్నారు. ఈ విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలని క్షేత్ర స్థాయి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎస్ వెంకటరాజు, రమ్య, నాగమణి, హెల్త్ అసిస్టెంట్స్ సీతయ్య, శ్రీనివాస్, తాతాజీ, ఆశా కార్యకర్తల సంతోషి, జ్యోత్స్న పాల్గొన్నారు.

రీ సర్వే పనుల పరిశీలన

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్లలో జరుగుతున్న రీ సర్వే పనులను ఆర్‌డిఒ ఎం.ముక్కంటి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవాకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, వైసిపి నాయకులు దంగేటి బాపనయ్య, జె.మాణిక్యం, జిలగం వెంకన్న, ఇన్‌ఛార్జి తహశీల్దార్ జెడి.కిషోర్‌బాబు, ఇఒపిఆర్‌డి రాజ్‌కుమార్, మండల సర్వేయర్ వెంకటశివ, ఎపిఒ ప్రసాద్ పాల్గొన్నారు.

గోడ పత్రిక ఆవిష్కరణ

రావులపాలెం : కొత్తపేట మండల పలివెలలోని ఉమాకొప్పులింగేశ్వరస్వామి కళ్యాణోత్సవాల పోస్టర్‌ను ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ నెల 16 నుంచి 21 వరకు ఈ కల్యాణోత్సవాలు జరుగనున్నాయి. రావులపాలెం మండలం గోపాలపురంలోని ఎంఎల్ఎ జగ్గిరెడ్డి స్వగృహం వద్ద ఎంఎల్ఎ వీటిని ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఉమా కొప్పేశ్వర స్వామి కల్యాణోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని సూచించారు.

మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా 9వ అడిషనలు జిల్లా జడ్జి, రాజమహేంద్రవరం వారి కోర్టులో

E.P. No. 36/2019
O.S. No. 157/2016

Between:
Seera Venkateswara Rao, S/o. Gaddiyya, Andhra Nagar, Rajamahendravaram ***...D.Hr***
AND
Mohammad Ismail Sumaiya Banu, W/o. Ismail, D.No. 31-3-10, Mochi Street, Rajamahendravaram ***...J.Dr.***

పై నెంబరు వారంటు గ్రంధం J.Dr. కు Sale Notice నిమిత్తం దివి. 03-3-2023నకు పై కోర్టులో వాయిదా అయియున్నది. సదరు విషయమై సదరు J.Dr. కు ఏమైనా ఆక్షేపణలున్న ఎడల వారు **దివి. 03-3-2023వ తేదీన ఉదయం గం॥ 10.30లకు** స్వయంగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై శ్రీ కోర్టు వార్కి మనవి చేసుకొనవలెను. లేని ఎడల శ్రీ కోర్టు వారిచే Exparty Orders Pass కాబడును.

సిహెచ్.ప్రభాకరరావు
రాజమహేంద్రవరం అడ్వకేట్ ఫర్ D.Hr
23-2-2023 రాజమండ్రి

మహారాజశ్రీ రెండవ అదనపు జిల్లా జడ్జి మరియు మోటారు యాక్సిడెంట్ క్లయిం ట్రిబ్యునల్ అమలాపురం కోర్టులో

M.V.O.P.No. 137/2021

Between:
కొల్లు ఏసు ***...పిటీషనరు***
అండ్
అంగాడి రవిబ్రుందా
తండ్రి: శ్యామలారావు, హిందువు, డ్రయివర్ APSRTC బస్ నెంబరు AP 2805 TU 2198 రాజమండ్రి డిపో నె/o, ధవళేశ్వరం, రాజమండ్రి, R/o. జగన్నాధపురం బ్రిడ్జి దగ్గర, కాకినాడ.
...1వ రెస్పాండెంటు

పై నెంబరు పిటీషనులో శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు పిటీషనులో సమన్లు అమలు కొరకు పలుమార్లు ఆర్.పి. ద్వారాను సమన్లు పంపించిననూ, మీకు అమలు జరిగియుండలేదు. శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం **ది.09-03-2023వ తేదీన వాయిదా అయివున్నది.** కావున మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని పై తేదీన పై కోర్టు నందు ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరు అయ్యి, మీ ఆక్షేపణలు తెలిపర్చవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

జి.శ్రీదేవి
టి.సాంబమూర్తి
అమలాపురం, పిటీషనరు తరుపు అడ్వకేట్స్,
23-02-23. అమలాపురం.

<u>దావా సమను</u>

Under Order 5 Rule 20 Of C.P.C

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి ముమ్మిడివరం వారి కోర్టులో

ఒ.యస్.నెం. 69/2019

బిట్వీన్:
కూనపరెడ్డి పోతన రామచంద్రకుమార్ ***...వాది***
మరియు
రేవు మంగ వగైరా ***...ప్రతివాద్లు***

టు: 1వ ప్రతివాది:
రేవు మంగ, భర్త: లేటు సత్యనారాయణ, డో.నెం. 4-149, రేవువారి పేట, టి.కొత్తపల్లి, ఐ.పోలవరం మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

పై నెంబరు దావాలో మీకు వాది ఎన్నిసార్లు కోర్టు ద్వారానున్నూ, పోస్టు ద్వారానున్నూ దావా సమన్లు జారీ చేయించిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీయొక్క హాజరు నిమిత్తం **ది.20-03-2023 సం॥రం తేదీన ఆఖరి వాయిదా అయి ఉన్నది.** కావున ఆరోజు ఉదయం గం॥10:30 ని॥ల నుండి పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని ఖుద్దున గాని హాజరై మీ వాదనలు వినిపించుకొనవలెను. లేని ఎడల మీకు ఏవిధమైన అధ్యంతరములు, ఆక్షేపణలు లేవని మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలుపడమైనది.

వాయిదా : ది.20-03-2023

(శ్రీ కోర్టు వారి అనుమతిన)

బందా వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు
అడ్వకేట్, ముమ్మిడివరం. సెల్: 99485 82520

మహారాజశ్రీ 4వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. 883/2021

Between:
1. Burlagadda Jayarama Sridevi
2. Burlagadda Urjeeth
3. Mavireddy Satyanarayana ***...Plaintiffs***

AND

Smt. Kolli Vijayalakshmi, W/o. Kali Durga Prasada Rao, Hindu, aged 53 years, House wife, R/o. D.No. 46-13-7/8, Danavaipeta, Rajamahendravaram, E.G.Dt., ***...Defendant***

పై నంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 21-3-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జి.ఎస్.ఎస్.మురళీమోహన్
రాజమండ్రి **జి.వి.రామలక్ష్మి**
22-2-23 అడ్వకేట్సు, రాజమండ్రి

మహారాజశ్రీ 6వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. 488/2020

Between:
M/s. Syndicate Bank, Since merged with Canara Bank, Rep. by Manager, AVA Road, Rajahmundry. ***...Plaintiff***

AND

D-1: Kangala Sridevi, W/o. Kesava Rao, Hindu, aged 46 years, Proprietor of Sri Devi Mobiles, D.No. 80-16-5/4, A.V.A.Road, Srinivasa Nagar, Rajamahendravaram, E.G.District, RJCJ.
D-2: M.Murali Krishna, S/o. Nageswara Rao, Hindu, aged 55 years, Business, D.No. 82-18-1/2, Near GAIL Office, A.V.Apparao Road, Rajamahendravaram, E.G.District, RJCJ. ***...Defendants***

పై నంబరు దావాలో 1, 2 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 16-3-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జి.ఎస్.ఎస్.మురళీమోహన్
రాజమండ్రి **జి.వి.రామలక్ష్మి**
22-2-23 అడ్వకేట్సు, రాజమండ్రి

మహారాజశ్రీ తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

<u>ఐ.పి.నెం.2/2023</u>

బిట్వీన్:
వల్లూరి బ్రహ్మాజీ ***...పిటీషనరు***
అండ్
పెండ్యాల వీర్రాజు వగైరాలు ***...రెస్పాండెంట్లు***

రెస్పాండెంట్లు:

R-1: పెండ్యాల వీర్రాజు, తండ్రి: పాపారావు, వయస్సు 62 సం॥లు, బిజినెస్, డో.నెం. 2-21, వడిశలేరు గ్రామం, రంగంపేట మండలం.
R-2: ఉప్పలపాటి ఏడుకొండలు, తండ్రి: నారాయుడు, వయస్సు 58 సం॥లు, బిజినెస్, వడిశలేరు గ్రామం, రంగంపేట మండలం.
R-3: వల్లూరి వెంకటరమణ, తండ్రి: బాపన్న, వయస్సు 46 సం॥లు, బిజినెస్, వడిశలేరు గ్రామం, రంగంపేట మండలం.
R-4: గండి లక్ష్మి, భర్త: వెంకట్రావు, వయస్సు 65 సం॥లు, వడిశలేరు గ్రామం, రంగంపేట మండలం.
R-5: అల్లం నాగమ్మ, భర్త: రామయ్య, వయస్సు 70 సం॥లు, వడిశలేరు గ్రామం, రంగంపేట మండలం.
R-6: అల్ల వెంకట లక్ష్మి, భర్త: సుబ్బారావు, వయస్సు 65 సం॥లు, వడిశలేరు గ్రామం, రంగంపేట మండలం.
R-7: పెండ్యాల శేషగిరి, తండ్రి: నారయ్య, వయస్సు 60 సం॥లు, వడిశలేరు గ్రామం, రంగంపేట మండలం.
R-8: జొన్నాడ సత్తిబాబు, తండ్రి: నారాయణరావు, వయస్సు 65 సం॥లు, వడిశలేరు గ్రామం, రంగంపేట మండలం.
R-9: వల్లూరి ప్రసాద్, తండ్రి: వెంకట్రావు, వయస్సు 45 సం॥లు, వడిశలేరు గ్రామం, రంగంపేట మండలం.
R-10: బద్దె వెంకన్న, తండ్రి: పెద సన్యాసి, వయస్సు 70 సం॥లు, వడిశలేరు గ్రామం, రంగంపేట మండలం.
R-11: ఉప్పలపాటి సత్యనారాయణ, తండ్రి: పద్దయ్య, వయస్సు 70 సం॥లు, వడిశలేరు గ్రామం, రంగంపేట మండలం.
R-12: చావ వీరబాబు, తండ్రి: సత్యనారాయణ, వయస్సు 55 సం॥లు, వడిశలేరు గ్రామం, రంగంపేట మండలం.
R-13: మాతిన వెంకన్న దొర, తండ్రి: సూర్రావు, వయస్సు 60 సం॥లు, వడిశలేరు గ్రామం, రంగంపేట మండలం.
R-14: కాకర్ల సూరిబాబు, తండ్రి: వీర్రాజు, వయస్సు 65 సం॥లు, వడిశలేరు గ్రామం, రంగంపేట మండలం.
R-15: ఇమ్మిళ్ళ వెంకట్, తండ్రి: సూరిబాబు, వయస్సు 40 సం॥లు, వడిశలేరు గ్రామం, రంగంపేట మండలం.
R-16: కాకర్ల సాయి, తండ్రి: వెంకటపతి, వయస్సు 50 సం॥లు, వడిశలేరు గ్రామం, రంగంపేట మండలం.
R-17: రేణుమర్తి క్రిష్ణ, తండ్రి: వెంకట్రావు, వయస్సు 60 సం॥లు, వడిశలేరు గ్రామం, రంగంపేట మండలం.
R-18: చన్న ప్రభాకర్, తండ్రి: మార్నిరాజు, వయస్సు 60 సం॥లు, వడిశలేరు గ్రామం, రంగంపేట మండలం.
R-19: అక్కిన రాజు, తండ్రి: పోసియ్య, వయస్సు 60 సం॥లు, వడిశలేరు గ్రామం, రంగంపేట మండలం.
R-20: ఏలూరి రాధ, తండ్రి: సూరిబాబు, వయస్సు 45 సం॥లు, వడిశలేరు గ్రామం, రంగంపేట మండలం.
R-21: పైడిశెట్టి దొరయ్య, తండ్రి: నారాయణ మూర్తి, వయస్సు 70 సం॥లు, వడిశలేరు గ్రామం, రంగంపేట మండలం.
R-22: కరిపిన వీర్రాజు, తండ్రి: సత్యం, వయస్సు 75 సం॥లు, వడిశలేరు గ్రామం, రంగంపేట మండలం.
R-23: చీరుకురి గోవింద్, తండ్రి: తెలియదు, వయస్సు 80 సం॥లు, వడిశలేరు గ్రామం, రంగంపేట మండలం.
R-24: యాదన్న వెంకన్నబాబు, తండ్రి: పాపారావు, వయస్సు 62 సం॥లు, వడిశలేరు గ్రామం, రంగంపేట మండలం.
R-25: అక్కిన అనసూయ, భర్త: ఏడుకొండలు, వయస్సు 60 సం॥లు, వడిశలేరు గ్రామం, రంగంపేట మండలం.
R-26: అక్కిన సూర్యకాంతం, భర్త: వీర్రాజు, వయస్సు 70 సం॥లు, వడిశలేరు గ్రామం, రంగంపేట మండలం.
R-27: కొండురు ప్రసాద్, తండ్రి: చంచిరాజు, వయస్సు 35 సం॥లు, తాళ్ళూరు గ్రామం, గండేపల్లి మండలం.
R-28: వల్లూరి సత్యవతి, భర్త: సూర్యరావు, వయస్సు 70 సం॥లు, సామర్లకోట గ్రామం, మండలం.
R-29: గోలి శ్రీరాములు, తండ్రి: తెలియదు, వయస్సు 80 సం॥లు, గోలివారి వీధి, పెద్దాపురం.
R-30: దేవిన సూరిబాబు, తండ్రి: వీర్రాజు, వయస్సు 70 సం॥లు, రంగంపేట గ్రామం, మండలం.
R-31: పాలచర్ల బ్రహ్మాజీ, తండ్రి: తెలియదు, వయస్సు 70 సం॥లు, పెదపూడి గ్రామం, మండలం.
R-32: మీనవల్లి దేవి, భర్త: తెలియదు, వయస్సు 55 సం॥లు, దొమ్మడ గ్రామం, పెదపూడి మండలం.
R-33: రెడ్డి అనంత లక్ష్మి, తండ్రి: సత్యనారాయణ, వయస్సు 60 సం॥లు, పులగుర్తి గ్రామం, అనపర్తి మండలం.
R-34: మల్లపూడి వెంకట్రావు, తండ్రి: సత్యనారాయణ, వయస్సు 45 సం॥లు, నందరాడ గ్రామం, రాజానగరం మండలం.
R-35: క్రిపిల్లి సత్యనారాయణ @ పద్దబాబు, తండ్రి: తెలియదు, ఏడిద, మండపేట మండలం.
R-36: ప్రత్తిపాడి వెంకట్రావు, తండ్రి: తెలియదు, వయస్సు 78 సం॥లు, నందరాడ గ్రామం, రాజానగరం మండలం.
R-37: ఉప్పలపాటి వీరాస్వామి, తండ్రి: వెంకట్రాజు, వయస్సు 65 సం॥లు, రాజమహేంద్రవరం.
R-38: ఇదుపుగంటి శ్రీకాంత్, తండ్రి: తెలియదు, వయస్సు 35 సం॥లు, కొవ్వూరు గ్రామం, మండలం.
R-39: కొత్త రాంబాబు, తండ్రి: పెరుమల్లి, వయస్సు 60 సం॥లు, రాజమహేంద్రవరం.
R-40: ది.ఆఫీషయల్ రిసీవర్ రాజమహేంద్రవరం.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా పిటీషనరును ఇన్సాల్వెంటుగా డిక్లేరు చేయమని 40 రెస్పాండెంటు ద్వారా పిటీషనరు "సి-షెడ్యూలు" ఆస్తి ప్రాఫిట్స్‌ని 1 టు 39 రెస్పాండెంట్స్‌కి పంచమని పై కోర్టు నందు ఇన్సాలెంటు పిటీషను దాఖలు చేసియున్నాడు. కావున మీకు గాని ఇంకా ఎవరికైనా గాని ఆక్షేపణలు ఉన్న ఎడల **ది.09-03-2023వ తేదీన ఉదయం గం॥10:30 లగాయితూ మీరు స్వయంగా గాని, మీ తరుపు న్యాయవాదితో గాని పై కోర్టు నందు హాజరు అయి మీ వాదనను తెలుపుకోవలెను.** లేని ఎడల శ్రీ కోర్టు వారు మీకు పరోక్షముగా తీర్పు చెబుదురు.

(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)

పెద్దాపురం, **అత్తిలి ప్రభూజీ**
25-02-2023. అడ్వకేట్, పెద్దాపురం.